"సర్కారువారి ఆదేశమును వుల్లఘించుట నేరమని నేర్వలేదా?" అని ముఖ్యఅమాత్యులు కన్నెర్రజేసిరి.

"అయ్యా! నా పొట్టిచేర్రావాలు మాత్రం ఆంగ్లములో వుండ నీయండి" అని అందరూ మొరపెట్టుకొనిరి. అధికార భాష సంఘ అధ్య క్షులు కారణమయ్యేను.

ఒక డింభకుడు లజ్జతో "అయ్యా! మీరయినా చిత్తగించండి తెలుగు వ్యాకరణ శాస్త్రవేత్తలు మొదటి అక్షరం వక్కనుండు పూర్ణ సునాన్ని ని ఆ మొదటి అక్షరమునకే చెందవలెనని నిర్వచించిరికదా? మా ఇంటిపేరు లంకా. నన్ను జనార్ధనుడందురు. యిట్లయిన నా పొట్టిసంతంముఎట్లుండునో మీరే ఎరుగుదురు" అనెను.

మరొకరు అందుకుని "అయ్యా మా యింటిపేరు గుడి ఈయన యింటిపేరు మర్యాదవారు, ఈయన పూదలవారు. మా పేర్లు చెప్ప సభ్యత కాదు మీరే గ్రహించగలరు" అని తమ యిక్కటని విశదము చేసిరి.

నిర్దేశింపబడిన కర్మాధికారి లేఖద్వారా సర్కారువారు ఉదహరించిన ఆదేశములు జారీ చేయబడిన నిబంధనలు సడలించబడవచ్చని నిర్ణయమును పెద్దలంతా అచటనే గైకొనిరి.

## ఆత్మగౌరవం

మా ఐశ్వేశ్వరరావు, నేను ఒకటో తరగతినుంచి పి యు సిదాకా క్లాస్‌మేట్స్. వక్క వక్క ఇళ్లేమావి. ఐశ్వేశ్వరరావుకి చిన్నప్పటినుంచి ప్రిస్టేజ్, ఆత్మగౌరవం లాంటివి అధికం. తనవరకే, తనఇంటి వరకే కాక అది తన సందుకి, వూరికి చివరికి దాష్ట్రానికి కూడా వయసుతోపాటు అభి వృద్ధి చెందింది.

పి యు.సి తర్వాత నేను బి ఏలో చేరితే వాడు ఇంజనీరింగ్ కోర్సు కెళ్ళాడు. ఆ తర్వాత బ్రిటన్ వెళ్ళిపోయాడు. ఇండియాతో వాడికి నా ద్వారానే టచ్ ఎక్కువ.

ఇక్కడి దిన, వార, మాసపత్రికలు పంపటం, కొత్త తెలుగుసినిమా పాటల కేసెట్స్ రేడియోలో ప్రత్యేక కారంక్రమాల రికార్డ్సు చేసి పంపటం మొదలయిన కార్యక్రమాల్ని నా కప్పగించాడు. గత ఆరేళ్ళగా బ్రిటన్‌లో వుంటున్న వాడికి తెలుగుదేశం గురించి, ఆంధ్రరాష్ట్రంలో వున్న తెలుగు ప్రజలికి తెలిసిన దానికన్నా కొద్దో గొప్పో ఎక్కువే తెలుసు.

1981లో ఓసారి హైదరాబాదు వచ్చాడు. ఇక్కడి ప్రజలు ఎన్ని కష్టాలు పడుతున్నారో వివరించాను. బ్రిటన్‌లో దొరికే అత్యంత ఖర్చు లేని సాదాసౌకర్యాలు ఇక్కడ ఎందుకు దొరకవో తనకు అంతుపట్టడం లేదన్నాడు ఖాళీ సిగరెట్ పెట్టెలు రోడ్డుమీద పారేసే బదులు చెత్త కుండీలో ప్రజలు వేయకపోయినా, మునిసిపల్ కార్పోరేషన్ ఏం చేస్తోందని వాపోయాడు చివరకి ఇందుకు కారణం ప్రభుత్వమే అని నిర్ణయించాడు. ఈ ప్రభుత్వం వలన మనవాళ్ళ ఆత్మగౌరవం మంటకలిసిపోతుందన్నాడు మంచి ప్రభుత్వం వస్తేగాని తన బ్రిటీష్ భార్యని ఈ దరిద్ర స్టేట్‌కి తీసుకురానన్నాడు.

హఠాత్తుగా నెల్రక్రితం అందాల భార్యతో ఊడిపడ్డాడు మా యింటికి.

"ఇప్పుడు ఎలాగు ఆత్మగౌరవం నిలబెట్టే కొత్త ప్రభుత్వంవచ్చిందని నీవు పంపే పేపర్లలో చదివి, ధైర్యం చేసి, నా భార్యతో వచ్చాను" చెప్పాడు

మన రాష్ట్ర రాజధానిని తిలకించడానికి తన భార్యతో పాటు నన్ను వెంటపెట్టుకెళ్ళాడు

"ఇదివరకు ఆటో వాళు దగ్గర దూరం అయితే రాంపొమ్మనేవారు. కొత్తప్రభుత్వం వాళ్ళమీద తనిఖీ బృందాన్ని ఏర్పాటుచేసింది" చెప్పాడు

భార్యతో. ఓ ఆటోని అశోక్‌నగర్‌లో ఆపి "కల్పనా టాకీస్" అనిచెప్పి ఎక్కబోయాను. అక్కడినుండి ఖాళీగా రావాలని, రానని చెప్పి వెళ్ళిపోయాడు ఆటోవాడు. పళ్ళు పటపట కొరికాడు మనవాడు. ఇంకో ఆటో డ్రైవర్‌ని అడిగాడు. వాడు మరో పేపు ఆపుతేనే వస్తానన్నాడు. మూడో ఆటో వాడు మీటర్‌మీద రూపాయి ఎక్కువ ఇస్తేనే వస్తానన్నాడు.

"ఏది మన తనిఖీ బృందం?" అడిగాడు బాధగా.

"పేపర్లో, వార్తల్లో వుంది" చెప్పాను.

"ఏమిటివి? రోడ్లా! పాత ప్రభుత్వం వున్నప్పుడు రోడ్లు ఇంత అధ్వాన్నంగా లేవే అడిగాడు. రోడ్ల రిపేర్లకి చాలా మొత్తం కేటాయించారని పేపర్‌లో చదివానే?"

"ఎయిర్ కండీషన్డ్ హోటల్స్ మూసేశారే?" అడిగాడు తన భార్యకి ఆంధ్రుల పెసరట్, వుప్మా రుచి చూపించలేనందుకు చాలా చింతిస్తూ.

ప్రభుత్వ హోటల్ రేట విషయంలో పెట్టిన నిర్బంధం గురించి చెప్పాను. బ్రహ్మచారిగా హోటల్ స్ట్రయిక్ అప్పుడు నేపడ్డ బాధలు, ఆకలితో ఎలా నకనకలాడిపోయానో చెపుతూంటే "ఇంగ్లీషులో వద్దు, తెలుగులో ఏడు" అడ్డు పడ్డాడు నాకు మధ్యలో.

ఆర్టీసి సమ్మె జరిగినప్పుడు నేను ఎన్ని మైళ్లు నడిచిందీ కసిగా ఇంగ్లీషులో వివరించాను రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె వలన నా రేషన్ కార్డు స్థానంలో డూప్లికేట్‌ని సంపాదించలేక నే పడిన అవస్థని చెప్పాను. ఐలేశ్వరరావు పినతండ్రి కంపల్సరీ రిటైర్‌మెంట్ వలన వుద్యోగం లేకపోవటం, ఫలితంగా ఆయన రెండో కూతురి పెళ్ళి ఆగిపోవడం గురించి చెప్పాను. రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలలో పెరిగిన లంచగొండితనం....

"స్టాపిట్ ఐ సే" అరిచాడు.

ఆ రాత్రే బొంబేకి బయలుదేరాడు లండన్ వెళ్ళే విమానం పట్టుకోడానికి. వీడ్కోలు చెప్పిన నాతో, యిదివరకు ఆత్మగౌరవం లేకపోయినా కనీస సౌకర్యాలుండేవి. యిప్పుడా రెండూలేవు. నాకు పంపే ఆ బాకా చిన పత్రికని మానేసి మరొకటి పంపి తగలడు విసుక్కున్నాడు.

❋

# ఇండియా ఫర్ సేల్

ప్రపంచంలో అత్యంత ప్రసిద్ధమైన ఇల్లది.

వైట్ హౌస్!

అందులోని ఓవల్ ఆఫీస్‌లో అమెరికన్ ప్రెసిడెంట్ జాక్‌సన్ తన ఎదురుగా వున్న టేబిల్ మీద పడేసాడు ప్లాస్టిక్ ఫోల్డర్? దాంట్లోని కాగితాలన్నీ ఆయన క్రితం రోజు ఓసారి, వుదయం ఓసారి చదివాడు. మళ్ళీ ఇంకోసారి తిరగేసి ఆ ఫైల్‌ని టేబిల్ మీద పడేసాడు.

"ఎమేజింగ్" చెప్పాడు జాక్‌సన్.

"ఫెంటాస్టిక్" చెప్పాడు ఆ ఫోల్డర్‌లోని కాగితాలని అంతకురెండు రోజుల ముందే చదివిన సెక్రటరీ ఆఫ్ స్టేట్ డిక్‌సన్.

"ఇంట్రెస్టింగ్?" అడిగాడు అమెరికన్ గూఢచారిశాఖ సెంట్రల్ ఇంటిలిజెన్స్ ఏజన్సీ (సి ఐ ఏ.) డైరెక్టర్ డికెన్‌సన్.

"వెరీమచ్ ఇంట్రెస్టింగ్" చెప్పారు అమెరికన్ ప్రెసిడెంట్ జాక్‌సన్, సెక్రటరీ ఆఫ్ స్టేట్ డిక్‌సన్ ఒకేసారి.

"అసలెలా సాధ్యమయింది ఇది?" అడిగాడు జాక్‌సన్.

గొంతు సర్దుకున్నాడు డికెన్‌సన్. ఓ సారి టైని సర్దుకుని చెప్పసాగాడు.